Registered No. HSE/49. [Price : Rs.4-00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 37] AMARAVATI, FRIDAY, 26th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th July, 2019.

### L. A. Bill No. 37 of 2019

**A BILL TO ESTABLISH ANDHRA PRADESH HIGHER EDUCATION REGULATORY AND MONITORING COMMISSION TO MAINTAIN STANDARDS OF EDUCATION, REGULATION OF FEE, SERVICE CONDITION OF TEACHERS AND SAFEGUARD THE INTERESTS OF STUDENTS AND TO ENSURE PUBLIC SPIRITEDNESS, EQUITY, EXCELLENCE, FINANCIAL STABILITY AND PROBITY ALONG WITH GOOD GOVERNANCE AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India as follows:—

### CHAPTER-I
### PRELIMINARY

Short title, extent Commencement and application.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint:

(4) It shall apply to all Higher Educational Institutions including Medical, Dental, Agriculture, Horticulture and Veterinary institutions in the State of Andhra Pradesh.

Definitions.

**2.** In the Act, unless the context otherwise requires. -

(1) "AFRC" means the Admission and Fee Regulatory Committee, Andhra Pradesh, established under GO Ms. No.6, dated 8-01-2007;

(2) "Commission" means the Regulatory and Monitoring Commission established under section 3 of this Act;

(3) "Government" means the Government of Andhra Pradesh;

(4) "Higher Education" means study of a curriculum or course for the pursuit of knowledge beyond 10+2 level;

(5) "Higher Educational Institution" means any institution of education post the secondary school level (Grade 12) that awards a degree, diploma, certificate or other academic distinction at any level in any field or discipline;

(6) "Member" means a member of the Commission including the Vice - Chairperson;

(7) "prescribed" means prescribed by rules made under this Act;

(8) "private university" means a university established under section 3 of the Andhra Pradesh Private Universities (Establishment and Regulations) Act, 2016;

(9) "regulations" means regulation made by the Commission under section 22 of this Act;

(10) "Regulatory Authority" means any Statutory State or Central Regulatory Authority set up for the purpose regulating Higher Education under any other Act or Rules for the time being in force;

(11) "student" means person enrolled in the Higher Educational Institution for pursuing a course of study for the award of a degree, diploma, certificate or other academic distinction;

(12) "teacher", means a Professor, Associate Professor, Assistant Professor, lecturer or any other person required to impart education or to guide research or render guidance in any other form to the students for pursuing a course of study in Higher Educational Institutions;

(13) "University" means a University established or incorporated by or under a State Act;

(14) "University Grants Commission" means the University Grants Commission established under the University Grants Commission Act, 1956.

## CHAPTER – II

## ESTABLISHMENT OF THE COMMISSION

**3.** (1) With effect from such date as the State Government may, by notification in the Official Gazette, appoint, there shall be established a Commission by the name of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission. *Establishment of Commission.*

(2) The Commission shall be a body corporate having perpetual succession and a common seal and shall sue and be sued by the said name.

(3) The headquarters of the Commission shall be at such a place as may be notified by the State Government.

4. (1) The Commission shall consist of – *Composition of the Commission*

(a) A Chairperson who is a retired judge of the High Court;

(b) A Vice Chairperson who is an eminent academician;

(c) One Member who is, an eminent Chartered Accountant or a person with over 25 years of experience in the field of Public Finance;

(d) Three Members who are experts and not less than the rank of a Professor preferably with over 25 years of teaching & research experience from any of the following disciplines:

(i) Social Sciences;

(ii) General Science;

(iii) Medical and Dental Sciences;

(iv) Engineering and Architecture;

(v) Agriculture and Allied Sciences;

(e) One Member who has extensive experience in administrative matters preferably a person belonging to the Indian Administrative Service either working or retired;

(f) One representative from one of the Higher Educational Institutions in the State.

All members must be of unimpeachable integrity and of undoubted eminence in their fields.

(2) There shall be a Secretary who shall be the Chief Executive Officer of the Commission who shall be appointed by the State Government in consultation with the Commission on such term and conditions, as may be prescribed.

(3) The Chairperson and members of the Commission shall be appointed by the State Government, for a maximum period of five years or until he or she attains the age of 70 years, whichever is earlier:

Provided that after the expiry of the term of office, the Chairperson or the member, as the case may be, shall be ineligible for further employment or any assignment with the State Government within or outside Andhra Pradesh.

Appointment of Chairperson and Members.

**5.** (1) The Chairperson shall be appointed by the Government in consultation with the Chief Justice of High Court, Andhra Pradesh.

(2) Members of the Commission shall be appointed by a Search-cum-selection Committee consisting of, —

(a) the Chief Secretary to the Government of Andhra Pradesh – Chairperson ex officio; and

(b) four experts of repute who have special knowledge of, and professional experience in, higher education and research, belonging to Institutes of National Importance or Central Universities, not holding any office of profit under the Government of Andhra Pradesh, to be nominated as members by the State Government.

(3) The term of the Search-cum-selection Committee and the manner of selection of panel of names shall be such as may be prescribed.

Vacancy filled by the Government.

6. (1) In the event of the occurrence of a vacancy in the office of the Chairperson by reason of his death, resignation or otherwise, the State Government shall, appoint the Chairperson immediately in accordance with provision of this Act within 90 days.

(2) When the Chairperson is unable to discharge his functions owing to absence, illness or any other cause, the Vice – Chairperson will discharge the functions of the Chairperson till the Chairperson assumes the charge of his duties.

7. (1) Any member may, by notice in writing, addressed to the Government, resign from office; Resignation and Removal of members

(2) The State Government may by order remove from office, any member on the grounds of public interest;

(3) No member shall be removed from office without giving such member an opportunity to defend himself.

8. (1) To efficiently discharge its functions under this Act, the Commission shall engage such number of officers and other employees as it may consider necessary, subject to such regulations as may be made in this regard. Appointment of officers and other employees of the commission.

(2) The terms and conditions of service of the officers and employees of the Commission shall be such as may be prescribed.

## CHAPTER – III

## POWERS AND FUNCTIONS

9. The Commission shall take all such steps as are necessary, for ensuring coordinated and integrated development of Higher Education and maintain high standards for the purposes of performing its functions under this Act,- Powers and functions of the Commission

(a) the Commission shall ensure that standards of admission, teaching, examination, research, qualification of teachers and infrastructure, are being maintained by the Higher Educational Institutions in accordance with the guidelines issued by the Regulatory Authorities of the Central Government from time to time;

(b) the Commission shall have the power to monitor and regulate Fee in Higher Educational Institutions in accordance with the rules, guidelines and procedures, prescribed for the purpose;

(c) the Commission shall have power to regulate the aspects of conduct of entrance test/admissions by Private Higher Educational Institutions in accordance with rules framed by the State Government;

(d) the Commission shall monitor the service conditions of teachers working in Private Higher Educational Institutions and take steps to protect their interests including making appropriate enforceable recommendations to the respective regulatory authorities;

(e) the Commission shall ensure redressal of grievances of students and parents in a time bound manner;

Act No.3 of 2016.

(f) the Commission shall take all action pertaining to and pursuant upon liquidation of private universities to ensure smooth closure as mandated in Section 32(11)(e) of the Andhra Pradesh Private Universities (Establishment and Regulations) Act, 2016;

(g) the Commission shall advise, when called upon to do so by the State Government, as the case may be, on policies relating to higher education and research in any field of knowledge therein;

(h) the Commission may ensure that all Higher Education Institutions comply with guidelines of information disclosure to monitor and evaluate their performance in coordination with regulatory bodies such as the Universities, Andhra Pradesh State Council of Higher Education;

(i) the findings of the Commission shall be communicated to the Higher Educational Institutions formally, with a direction to rectify deficiencies noted within an acceptable timeframe. At all times, the Higher Educational Institutions shall have both the right to represent to the Commission against conclusion on deficiencies, as well as the responsibility to comply with the deficiencies expeditiously;

(j) whenever required, the commission may consult various stake holders, including representatives of Private Higher Educational Institutions from time to time.

Penalties.

**10.** (1) The Commission may, for the contravention of any provision of this Act or the rules or regulations made there under, or directions issued by the Commission, impose an appropriate penalty as prescribed under the rules:

Provided that no penalty shall be imposed unless the institution concerned is given an opportunity of being heard.

(2) In case of successive violations of any provision of this Act, rules and regulations made there under, the Commission can advise the appropriate statutory authority and the concerned University for the withdrawal of affiliation or recognition and even order closure in necessary.

(3) The penalty imposed under sub- section (1) shall be recoverable from the endowment fund or any other Fund available with the Institution as an arrear of land revenue from the Higher Educational Institution concerned.

**11.** (1) The Commission shall, for the purposes of any inquiry or proceedings under this Act, have the same powers as are vested in a civil court under the Code of Civil Procedure, 1908 in respect of the following matters, namely:- Procedure and Powers of the Commission. Central Act No.5 of 1908.

(a) Summoning and enforcing the attendance of any person and examining him on oath;

(b) discovery and production of any document or other material object producible as evidence;

(c) receiving evidence on affidavits;

(d) requisitioning of any public record;

(e) issuing commission for the examination of witnesses;

(f) reviewing its decisions, directions and orders;

(g) any other matters which may be prescribed;

(2) The Commission shall have the powers to pass such interim order in any proceeding, hearing or matter as the Commission may consider appropriate.

(3) The Commission may authorize any person, as it deems fit, to represent the interest of the students and parents in the proceedings before it.

(4) All disputes under this Act shall be decided summarily in accordance with the provisions of Order XXXVII of the Code of Civil Procedure, 1908.

(5) Notwithstanding anything contained in this Act, all the Higher Education Institution shall be bound to comply with all the orders passed, rules, regulations, norms, etc., of the Regulatory Authorities and provide all such facilities and assistance to such Authorities as are required by them to discharge their duties and carry out their functions.

**12.** (1) The Andhra Pradesh Admission and Fee Regulatory Committee (AFRC) will cease to hold office upon the formation of the Commission as specified under Section 3 of this Act; the functions of AFRC will be carried out by the Commission. Regulations.

(2) The Commission will also carry out the provisions under Section 32 of the Andhra Pradesh Private Universities (Establishment and Regulations) Act, 2016. Act No.3 of 2016

## CHAPTER – IV

## FINANCE, ACCOUNTS AND AUDIT

Payment to the Commission

13. The State Government may, after due appropriation made by the State Legislature by law in this behalf, pay to the Commission in each financial year such sums as may be considered necessary for the performance of functions of the Commission under this Act.

Fund of the Commission

14. (1) The Commission shall have its own Fund; and all sums which may from time to time be paid to it by the State Government and all the receipts of the Commission shall be credited to the Fund and all payments by the Commission shall be made there from.

(2) The Commission may spend such sums as it deems fit for performing its functions under this Act, and such sums shall be treated as expenditure payable out of the Fund of the Commission.

Budget

15. The Commission shall prepare, in such form and at such time, each year as may be prescribed, a budget in respect of the ensuing financial year, showing the estimated receipts and expenditure, and copies thereof shall be forwarded to the State Government.

Accounts and Audit of the Commission

16. (1) The Commission shall maintain its accounts in such form and in such manner as may be prescribed.

(2) The accounts of the Commission shall be audited annually by the Comptroller and Auditor General of India.

(3) The annual accounts of the Commission together with the audit report thereon shall be forwarded to the State Government, the Government shall cause the same to be laid before the State Legislature and shall also forward a copy of the audit report to the Commission for taking suitable action on the matter arising out of the audit report.

Annual Report

17. The Commission shall, as soon as, may be, after the end of each financial year, prepare and submit to the State Government, before such date and in such form as may be prescribed, a report giving an account of its activities during the previous year and the State Government, shall cause every such report to be laid before the Legislative Assembly as soon as may be, after its receipt.

## CHAPTER - V
## MISCELLANEOUS

**18.** Chair-person and all the Members of commission established under this Act, and all officers and other employees of the Commission when acting or purporting to act in pursuance of any provisions of this Act, or regulations made or orders or directions issued thereunder shall be deemed to be public servants with the meaning of section 21 of the Indian Penal Code, 1860.

Chairperson and members, officers, and employees of the commission to be public servants.

Central Act No. 45 of 1860.

**19.** No suit, prosecution, or other legal proceedings shall lie against the commission, or chairperson or any member, officer, employee in respect of anything done or intended to be done in good faith, or any contract of any kind entered into by the commission in good faith in pursuance of this Act, or the regulations made, or orders or directions issued thereunder.

Protection of actions taken in good faith.

**20.** (1) The State Government shall be empowered to seek a review of any of the decisions of the Commission, for reasons to be recorded in writing.

Power of State Government to issue directions

(2) The State Government can revise and modify the order of the Commission through speaking order in public interest.

**21.** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the State Government may, by order published in the Official Gazette, make such provisions, not inconsistent with the provisions of this Act, as appear to it to be necessary for the purpose of removing the difficulty:

Power to remove difficulties

Provided that no such order shall be made after the expiry of three years from the commencement of this Act.

(2) Every order made under this Section shall be laid, as soon as it is made before the State Legislature.

**22.** **(1)** The Commission may, make regulations to carry out the provisions of this Act with prior approval of the Government.

Power to make regulations

(2) Every Regulations made under this Section shall be laid, as soon as it is made before the State Legislature.

**23.** (1) The State Government may, by notification publish in the Official Gazette, make rules for carrying out the provisions of this Act.

Power to make rules.

(2) Without prejudice to the generality of the foregoing powers, such rules may provide for all or any of the following matters, namely: -

(a) procedure to follow by the members in the discharge of their functions;

(b) to monitor Higher Educational Institutions;

(c) the form and manner in which the accounts shall be maintained by the Commission under Section 17 of this Act;

(d) such other matters as may be required for proper functioning of the Commission.

(3) Every rule made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature of the State agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, with effect from the date on which the modification or annulment in the Andhra Pradesh Gazette is notified, have effect only in such modified form or shall stand annulled, as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

India's higher education system is the world's third largest in terms of students, next to China and the United States. In recent times, privatization has resulted in exponential growth of the Higher education sector, resulting in a host of issues including the overall decline in quality of education, increased corruption and higher costs of education.

The Draft National Education Policy, 2019 acknowledges these challenges and calls for the development of responsive and minimalistic – light but tight- regulation, which aims to ensure public spiritedness, equity, excellence, financial stability and probity, along with good governance.

The State of Andhra Pradesh is embarking on a journey to develop and augment the higher education sector. Equity, Quality, Accessibility and Affordability are critical towards fulfilling the objectives and the larger vision for higher education in the state.

In accordance with the objectives of draft National Education Policy, 2019, the Government of Andhra Pradesh aims to establish a regulator at the State level, which would also bridge the distance between the central regulators and higher educational institutions. The regulator would be more aware of the local level problems and gives due consideration to such issues. Presence of regulator would increase regulatory compliance and the accountability of education institution to the people and students in particular, thereby enhancing transparency.

Accordingly, it has been decided to establish the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission with the intention to promote uniform development of quality education in higher educational institutions with particular focus on ensuring maintenance of standard of education, regulation of fee and service conditions of teachers and to regulate all matters pertaining to higher education.

This Bill seeks to achieve the above objectives.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## FINANCIAL MEMORANDUM

The proposal pertains to establishment of Higher Education Regulatory and Monitoring Commission in the State of A.P. The said Regulatory Commission will consist of a Chairman who will be retired Judge of High Court, a Vice-Chairman, three (3) Academic Members, one Finance Member and one administrative Member. These persons have to be paid remuneration besides other perks. All the members of the Commission are expected to work fulltime around the year. Hence, vehicles also need to be provided either hired or Govt owned. The Commission will also have a Chief Executive Officer (CEO) as head of the Office Staff in the rank of a Secretary to Govt besides support staff. At present there is a body called AFRC which is expected to be subsumed in the proposed Regulatory Commission. The expenditure on AFRC will be done away with. The expenditure of on account of the proposed commission would be Rs.5.00 crores (Rupees five crores) per annum approximately.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clauses 1(3),3,4,5,8,9,11,15,16,17,22 and 23 of the Bill authorizes the Government to issue notification and to make rules in respect of matters specified therein. The notification issued which is intended to cover matters mostly of procedural in nature has to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the Legislature of the State.

The above provision of the Bill regarding delegated legislation are thus of a normal type and are mainly intended to cover maters of procedure.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జులై 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 37వ శాసనసభ బిల్లు

**విద్యా ప్రమాణములను కాపాడుటకు, అధ్యాపకుల సర్వీసు నిబంధన మరియు ఫీజులను క్రమబద్ధము చేయుటకు, విద్యార్థుల ప్రయోజనాల సంరక్షణ మరియు లోకోపకారబుద్ధి, సమానత్వం, శ్రేష్టత, ఆర్థికపరమైన స్థిరత్వము, సత్యవర్తన మరియు సుపరిపాలన ఉండునట్లు చూచుటకై ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యను క్రమబద్ధము చేయు మరియు పర్యవేక్షించు కమీషనును స్థాపించుటకు మరియు దానికి సంబంధించిన లేక ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనముచేయబడినది:-

### అధ్యాయము – I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యను క్రమబద్ధము చేయు మరియు పర్యవేక్షించు కమీషను చట్టము, 2019 అని పేర్కొనవచ్చును; సంగ్రహనామము, వర్తింపు.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికి విస్తరించును.

(3) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజెటులో నియతముచేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

(4) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని వైద్య, దంతవైద్య, వ్యవసాయ, ఉద్యానవన మరియు పశువైద్య సంస్థలతో సహా ఉన్నత విద్యా సంస్థలన్నింటికి వర్తించును.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థమును కోరిననే తప్ప,- నిర్వచనములు.

(1) "ఏఎఫ్ఆర్‌సీ" అనగా 2007, జనవరి 8వ తేదీ నాటి జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.06 క్రింద ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌లోని ప్రవేశముల మరియు ఫీజులను క్రమబద్ధమును చేయు కమిటీ అని అర్థము;

(2) "కమీషను" అనగా ఈ చట్టపు 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేసిన క్రమబద్ధము చేయు మరియు పర్యవేక్షించు కమీషను అని అర్థము;

(3) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(4) "ఉన్నత విద్య" అనగా 10+2 స్థాయికి మించి విజ్ఞానమును పొందుటకైన పాఠ్యాంశాల లేదా అధ్యయనా క్రమము అని అర్థము;

(5) "ఉన్నత విద్యా సంస్థ" అనగా మాధ్యమిక పాఠశాల స్థాయి (గ్రేడు 12) తరువాత డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేటును లేదా ఏదైనా స్థాయిలో, ఏదైనా రంగము లేదా అభ్యాసములో ఇతర విద్యావిషయక విశిష్ట యోగ్యతను ప్రదానముచేయు ఏదైనా విద్యా సంస్థ అని అర్థము;

(6) "సభ్యుడు" అనగా వైస్-ఛైర్‌పర్సన్‌తో సహా కమీషను యొక్క సభ్యుడు అని అర్థము;

(7) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(8) "ప్రైవేటు విశ్వవిద్యాలయము" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 అని అర్థము;

(9) "వినియమములు" అనగా ఈ చట్టపు 22వ పరిచ్ఛేదము క్రింద కమీషనుచే చేయబడిన "వినియమము" అని అర్థము;

(10) "క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థ" అనగా తత్సమయమున అమలులో నున్న ఏదైనా ఇతర చట్టము లేదా నియమముల క్రింద ఉన్నత విద్యను క్రమబద్ధము చేయు ప్రయోజనము కొరకు రూపొందించిన ఏదైనా రాష్ట్ర లేక కేంద్ర శాసనాత్మకమైన క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థ అని అర్థము;

(11) "విద్యార్థి" అనగా డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేటు లేదా ఇతర విద్యావిషయక విశిష్ట యోగ్యతను పొందుటకై అధ్యయన అభ్యాసము (కోర్సు)ను సాగించుటకు ఉన్నత విద్యా సంస్థలో నమోదైన వ్యక్తి అని అర్థము;

(12) "అధ్యాపకుడు" అనగా ఉన్నత విద్యా సంస్థలో అధ్యయన అభ్యాసము (కోర్సు)ను సాగించు విద్యార్థులకు విద్యను గరపు లేదా పరిశోధనలో మార్గదర్శకత్వము చేయు లేదా ఏదైనా ఇతర రూపంలో మార్గదర్శకత్వము వహించు ప్రొఫెసరు, అసోసియేట్ ప్రొఫెసరు, అసిస్టెంటు ప్రొఫెసరు, లేదా ఎవరైనా ఇతర వ్యక్తి అని అర్థము;

(13) "విశ్వవిద్యాలయము" అనగా ఒక రాష్ట్ర చట్టముచే లేదా దాని క్రింద ఏర్పాటు చేసిన లేదా నిగమితమొనర్చిన విశ్వవిద్యాలయము అని అర్థము;

(14) "విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను" అనగా విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను చట్టము, 1956 క్రింద ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను అని అర్థము.

## అధ్యాయము – II

## కమీషను ఏర్పాటు

కమీషను ఏర్పాటు

3. (1) రాష్ట్ర ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యను క్రమబద్ధము చేయు మరియు పర్యవేక్షించు కమీషను అను పేరుతో ఒక కమీషనును ఏర్పాటు చేయవలెను.

(2) కమీషను, శాశ్వత ఉత్తరాధికారము మరియు సామాన్యమోహరును కలిగిన నిగమనికాయముగా ఉండును మరియు ఆ పేరుతో అది దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

(3) కమీషను ప్రధాన కార్యస్థానము రాష్ట్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ప్రదేశములో ఉండును.

4. (1) కమీషను ఈ క్రింది వారిని కలిగి ఉండవలెను- కమీషను స్వరూపము.

(ఎ) ఒక ఛైర్‌పర్సన్, అతను ఉన్నత న్యాయస్థానమునకు చెందిన విశ్రాంత న్యాయమూర్తి అయి ఉండవలెను;

(బి) వైస్-ఛైర్‌పర్సన్ అతను ఒక ప్రముఖ విద్యావేత్త అయి వుండవలెను;

(సి) ఒక సభ్యుడు, అతను ఒక ప్రసిద్ధ ఛార్టెర్డ్ అకౌంటెంటు లేదా పబ్లిక్ ఫైనాన్సు రంగములో 25 సంవత్సరములకుపైగా అనుభవము కలిగిన వ్యక్తి అయి ఉండవలెను;

(డి) ముగ్గురు సభ్యులు ప్రొఫెసరు హోదాకు తక్కువ కానటువంటి నిపుణులై ఉండవలెను మరియు ప్రధానంగా ఈ క్రింది ఏవైనా అధ్యయనాంశాలలో 25 సంవత్సరములకు పైగా బోధనలో మరియు పరిశోధనలో అనుభవమును కలిగి ఉండవలెను:

(i) సామాజిక శాస్త్రములు;

(ii) సాధారణ శాస్త్రములు;

(iii) వైద్య మరియు దంతవైద్య శాస్త్రములు;

(iv) ఇంజనీరింగు మరియు వాస్తుశిల్ప శాస్త్రము;

(v) వ్యవసాయ మరియు అనుబంధ శాస్త్రాలు;

(ఇ) పరిపాలనా విషయములలో విస్తృతమైన అనుభవము కలిగిన, ప్రధానంగా పనిచేయుచున్న లేక పదవీ విరమణ చేసిన భారతీయ పరిపాలనా సేవ (ఐ.ఏ.ఎస్)కు చెందిన వ్యక్తియైన సభ్యుడు ఒకరు;

(ఎఫ్) రాష్ట్రములోని ఉన్నత విద్యాసంస్థలలో నుండి ప్రతినిధి ఒకరు వుండవలెను. సభ్యులందరూ నిష్కళంక సత్యనిష్టతను కలిగి ఉండి మరియు వారి రంగములలో నిస్సందేహంగా ప్రసిద్ధులై ఉండవలెను.

(2) కమీషనుకు ఒక కార్యదర్శి ఉండవలెను, అతను కమీషనుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఉండును. కమీషనుతో సంప్రదించిన మీదట విహితపరచునట్టి నిబంధనలు మరియు షరతులపై రాష్ట్ర ప్రభుత్వము ఆయనను నియమించవలెను:

(3) కమీషను ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు ఐదు సంవత్సరముల కాలావధిపాటు లేదా అతడు లేక ఆమె 70 సంవత్సరముల వయసుకు చేరుకునే వరకు ఏది ముందయితే అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వముచే నియమించబడవలెను.

అయితే, ఛైర్‌పర్సన్ లేక సందర్భానుసారముగా సభ్యుని పదవీ కాలావధి ముగిసిన తరువాత ఆంధ్రప్రదేశ్ లోపల లేదా బయట తదుపరి నియామకమునకు లేదా రాష్ట్ర ప్రభుత్వముతో ఏదైనా నియత కార్యమునకు అనర్హుడగును.

ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల నియామకము.

5. (1) ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయాధీశునితో సంప్రదించిన మీదట ఛైర్‌పర్సన్‌ను నియమించవలెను.

(2) కమీషన్ సభ్యులు సర్చ్-కమ్-సెలక్షన్ కమిటీచే నియమించబడుదురు మరియు ఆ కమిటీ ఈ క్రింది వారితో కూడి ఉండును,-

(ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - పదవిరీత్యా ఛైర్‌పర్సన్; మరియు

(బి) ఉన్నత విద్య మరియు పరిశోధనలో వృత్తిపరమైన అనుభవము మరియు ప్రత్యేక పరిజ్ఞానము కలిగిన నలుగురు ప్రముఖులైన నిపుణులు. వీరు జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలకు లేదా కేంద్రీయ విశ్వవిద్యాలయములకు చెందినవారై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము క్రింద ఎటువంటి లాభదాయకమైన పదవిని కలిగి ఉండక, రాష్ట్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడుదురు.

(3) సర్చ్-కమ్-సెలక్షన్ కమిటీ పదవీ కాలావధి మరియు ప్యానల్ యొక్క పేర్ల ఎంపిక రీతి విహితపరచునట్లుండును.

ప్రభుత్వము ఖాళీలను భర్తీ చేయుట.

6. (1) మరణము, రాజీనామా లేదా ఇతర విధమైన కారణము వలన ఛైర్‌పర్సన్ పదవికి ఖాళీ ఏర్పడిన సందర్భంలో, రాష్ట్ర ప్రభుత్వము, 90 రోజులలోపల ఈ చట్టపు నిబంధనలననుసరించి ఛైర్‌పర్సన్‌ను వెంటనే నియమించవలెను.

(2) హాజరుకాలేని, అనారోగ్యము లేదా ఇతర కారణముగా ఛైర్‌పర్సన్ తన కృత్యములను నిర్వర్తించలేనపుడు, ఛైర్‌పర్సన్ తన విధులను స్వీకరించునంత వరకు, ఛైర్‌పర్సన్ కృత్యములను వైస్-ఛైర్‌పర్సన్ నిర్వర్తించవలెను.

సభ్యుల రాజీనామా మరియు తొలగింపు.

7. (1) ఎవరైనా సభ్యుడు, వ్రాతపూర్వకంగా ప్రభుత్వమునకు లేఖ వ్రాస్తూ తన పదవికి రాజీనామా చేయవచ్చును;

(2) రాష్ట్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా, ఉత్తరువు ద్వారా ఎవరైనా సభ్యుడిని పదవినుండి తొలగించవచ్చును;

(3) సభ్యునికి తనకు తానుగా ప్రతివాదించుకొనుటకు అవకాశమీయకుండా, అట్టి సభ్యుడిని పదవి నుండి తొలగించరాదు.

కమీషను హక్కు అధికారులు మరియు ఇతర ఉద్యోగుల నియామకం.

8. (1) ఈ చట్టము క్రింద కమీషను తన కృత్యములను సమర్థవంతంగా నిర్వహించడానికై, ఈ విషయములో చేయబడు అట్టి నిబంధనలకు లోబడి అవసరమని భావించినట్టి అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించుకొనవచ్చును.

(2) కమీషన్ అధికారులు మరియు ఉద్యోగుల నిబంధనలు మరియు సేవా షరతులు విహితపరచునట్లుండవలెను.

## అధ్యాయము - III

## అధికారములు మరియు కృత్యములు

9. పాఠశాల విద్యా సమన్వయీకరణ మరియు ఏకీకరణకు అవసరమైన చర్యలన్నింటిని కమీషన్ శ్రద్ధవహించవలెను మరియు ఈ చట్టపు కృత్యములను నిర్వర్తించడానికి ఉన్నత ప్రమాణాలు పాటించడానికి కృషి చేయవలెను. కమీషను యొక్క అధికారములు మరియు కృత్యములు.

(ఎ) కమీషను, ఆయా సమయములందు కేంద్ర ప్రభుత్వము యొక్క క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థలచే జారీ చేయబడు మార్గదర్శకముల ననుసరించి ఉన్నత విద్యా సంస్థలచే నిర్వహించబడుతున్న ప్రవేశముల ప్రమాణములు, బోధన, పరీక్షలు, పరిశోధన, అధ్యాపకుల విద్యార్హతలు మరియు మౌలిక సదుపాయములను అనుసరించునట్లు చూడవలెను;

(బి) కమీషను, ఆ ప్రయోజనము నిమిత్తం విహితపరచిన నియమములు, మార్గదర్శకత్వములు మరియు కార్యవిధానముల ననుసరించి ఉన్నత విద్యా సంస్థల ఫీజును క్రమబద్ధము చేయుటకు మరియు పర్యవేక్షించు అధికారమును కలిగి ఉండును;

(సి) కమీషను, రాష్ట్ర ప్రభుత్వముచే రూపొందించబడిన నియమముల ననుసరించి ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల ప్రవేశ పరీక్ష నిర్వహణ/ప్రవేశముల యొక్క దృక్పథములను క్రమబద్ధము చేయుటకు అధికారము కలిగి ఉండును;

(డి) కమీషను, సంబంధిత క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థలకు అమలు పరచదగిన సముచిత సిఫారసులు చేయుటతో సహా ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకుల సేవా షరతులను పర్యవేక్షించవలెను మరియు వారి హితములను పరిరక్షించుటకు చర్యలను తీసుకొనవలెను;

(ఇ) కమీషను, సమయబద్ధమైన రీతిలో విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఇబ్బందులను నివారించునట్లు చూడవలెను;

(ఎఫ్) కమీషను, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 యొక్క 32(11)(ఇ) పరిచ్ఛేదములో ఆదేశించినట్లుగా ప్రైవేటు విశ్వవిద్యాలయాల పరిసమాప్తిని పురస్కరించుకొని సజావుగా మూసివేతకు సంబంధించిన అన్ని చర్యలను తీసుకొనవలెను; 2016లోని 3వ చట్టము.

(జి) కమీషను, రాష్ట్ర ప్రభుత్వము అట్లు చేయమని కోరినపుడు, ఉన్నత విద్య మరియు ఏదైనా రంగములో పరిశోధనా పరిజ్ఞానమునకు సంబంధించిన విధానాలపై సందర్భానుసారముగా సలహానీయవలెను;

(హెచ్) కమీషను, విశ్వవిద్యాలయములు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వంటి క్రమబద్ధము చేయు నికాయముల సహకారముతో వారి కార్య నిర్వహణను పర్యవేక్షించు మరియు విలువ కట్టుటకైన సమాచార వెల్లడికైన

(ఐ) కమీషను కనుగొనిన వాటిని ఉన్నత విద్యా సంస్థలకు లాంఛనప్రాయంగా తెలియజేయవలెను మరియు అనుమతించబడిన సమయము లోపల లోటుపాట్లను సరిదిద్దు కోవలసినదిగా ఆదేశించవలెను. అన్ని సమయములలో, ఉన్నత విద్యా సంస్థలకు లోటుపాట్ల మీద ముగింపుపై కమీషనుకు నివేదించుకొనుటకు, దానితో పాటుగా శీఘ్రంగా లోటుపాట్లను పాటించు బాధ్యతకైన హక్కు ఉండును;

(జె) అవసరమైనపుడు, కమీషను, ఆయా సమయములందు ప్రైవేటు విద్యా సంస్థల యొక్క ప్రతినిధులతో సహా వివిధ లబ్ధిదారులతో సంప్రదించవచ్చును.

పెనాల్టీలు.

10. (1) కమీషను, ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమములు లేదా వినియమముల యొక్క ఏదైనా నిబంధనను లేదా కమీషనుచే జారీ చేయబడిన ఆదేశములను ఉల్లంఘించినందుకు నియమములలో విహితపరచిన సముచిత పెనాల్టీని విధించవచ్చును:

అయితే, సంబంధిత సంస్థకు విన్నవించుకొనుటకు అవకాశము ఇచ్చిననే తప్ప, ఎలాంటి పెనాల్టీని విధించరాదు.

(2) ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమములు, వినియమములు ఏదైనా నిబంధనను వరుసగా ఉల్లంఘించిన సందర్భములో, కమీషను అనుబంధము లేదా గుర్తింపును ఉపసంహరించుటకు సముచిత శాసనాత్మక ప్రాధికార సంస్థను మరియు సంబంధిత విశ్వవిద్యాలయముకు సలహా ఈయవలెను మరియు అవసరమైనచో మూసివేయుటకు ఉత్తరువు చేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద విధించబడిన పెనాల్టీని, సంబంధిత భూమి శిస్తు బకాయిలాగా, సంబంధిత ఉన్నత విద్యా సంస్థల నుండి ధర్మదాయ నిధి లేదా సంస్థ వద్ద లభ్యమగు ఏదైనా ఇతర నిధి నుండి వసూలు చేయవలెను.

కమీషను అధికారములు మరియు ప్రక్రియ.

1908లోని 5వ కేంద్ర చట్టము.

11. (1) కమీషను, ఈ చట్టము క్రింది ఏదైనా దర్యాప్తు లేదా ప్రొసీడింగుల ప్రయోజనము నిమిత్తం, ఈ క్రింది విషయాలకు సంబంధించి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానములో నిహితమైవున్న అవే అధికారములను కలిగి ఉండును, అవేవనగా :-

(ఎ) ఎవరైనా వ్యక్తిని హాజరుపరచుట, సమను చేయుట మరియు ప్రమాణముపై అతనిని పరీక్షించుట;

(బి) ఏదైనా దస్తావేజును లేదా సాక్ష్యముగా సమర్పించదగిన ఇతర విషయ వస్తువును వెతికి, సమర్పించుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యమును పొందుట;

(డి) ఏదైనా పబ్లిక్ రికార్డును కోరుట;

(ఇ) సాక్ష్యులను పరీక్షించుటకు కమీషను జారీచేయుట;

(ఎఫ్)తన నిర్ణయములను, ఆవేశములను మరియు ఉత్తరువులను పునః పరిశీలించుట;

(జి) విహితపరచునట్టి ఏవైనా ఇతర విషయములు.

(2) కమీషను తాను సబబని భావించునట్టి ఏదైనా ప్రొసీడింగు, వినుట లేదా విషయములో అట్టి మధ్యంతర ఉత్తరువును జారీ చేయుటకు కమీషనుకు అధికారము ఉండును.

(3) కమీషను, తన ముందు ఉన్న ప్రొసీడింగులలో విద్యార్థుల మరియు తల్లిదండ్రుల హితములపై ప్రాతినిధ్యము వహించుటకు తాను సబబని భావించునట్టి ఎవరైనా వ్యక్తికి ప్రాధికారమీయవచ్చును.

(4) ఈ చట్టము క్రింది వివాదములన్నింటిని, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క ఉత్తరువు XXXVII యొక్క నిబంధనలననుసరించి సంక్షిప్తముగా నిర్ణయించవలెను.

(5) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ, క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థలు జారీచేసిన ఉత్తరువులు, నియమములు, వినియమములు, కట్టుబాట్లు వంటి వాటన్నింటిని ఉన్నత విద్యా సంస్థలన్ని పాటించుటకు బద్ధమై ఉండవలెను మరియు అట్టి ప్రాధికార సంస్థలు వారి విధులను, కృత్యములను నిర్వర్తించుటకు వారికి అవసరమైనట్టి సౌకర్యములు మరియు సహాయమంతటిని సమకూర్చవలెను.

12. (1) ఈ చట్టపు 3వ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచినట్లుగా కమీషను రూపొందిన మీదట, ఆంధ్రప్రదేశ్ ప్రవేశముల మరియు ఫీజులను క్రమబద్ధము చేయు కమిటీ (ఏఎఫ్ఆర్సీ) పదవిని కలిగి ఉండుట కోల్పోవును; ఏఎఫ్ఆర్సీ కృత్యములను కమీషను నిర్వహించును. వినియమములు.

(2) కమీషను, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 యొక్క 32వ పరిచ్ఛేదము క్రింది నిబంధనలను కూడా నెరవేర్చును. 2016లోని 3వ చట్టము.

## అధ్యాయము - IV

## ఆర్థిక, అకౌంట్లు మరియు ఆడిట్

13. రాష్ట్ర ప్రభుత్వం, ఇందుకోసం చట్టం ద్వారా రాష్ట్ర శాసనమండలి చేసిన తగిన వినియోగం తరువాత ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఈ చట్టము క్రింద కమీషను యొక్క కృత్యములను నిర్వర్తించుటకు అవసరమని భావించునట్టి మొత్తాలను కమీషనుకు చెల్లించవచ్చును. కమీషను చెల్లింపు.

14. (1) కమీషను తన సొంత నిధిని కలిగి ఉండవలెను. మరియు ఆయా సమయములలో రాష్ట్ర ప్రభుత్వము దానికి చెల్లించిన అన్ని మొత్తములు మరియు కమీషను యొక్క అన్ని రాబడులను నిధికి జమచేయవలెను. మరియు దానినుండి కమీషను అన్ని చెల్లింపులను చేయవలెను. కమీషను నిధి.

(2) కమీషను, ఈ చట్టము క్రింద తమ కృత్యములను నిర్వర్తించుట కొరకు అది సబబని భావించినట్టి మొత్తములను ఖర్చు చేయవచ్చును మరియు అట్టి మొత్తములు కమీషను నిధినుండి చెల్లించదగు ఖర్చుగా పరిగణించబడవలెను.

బడ్జెటు.

15. కమీషను, ఆదాయ మరియు వ్యయముల అంచనాను చూపుతూ రాబోయే సంవత్సరమునకు సంబంధించిన బడ్జెటును ప్రతీ సంవత్సరము విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి సమయములో తయారు చేయవలెను మరియు వాటి ప్రతులను రాష్ట్ర ప్రభుత్వమునకు పంపవలెను.

కమీషను యొక్క అకౌంట్లు మరియు ఆడిట్.

16. (1) విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి రీతిలో కమీషను తన అకౌంట్లను నిర్వహించవలెను.

(2) కమీషను అకౌంట్లు, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరలుచే వార్షికముగా ఆడిటు చేయబడవలెను.

(3) కమీషను వార్షిక అకౌంట్లు, వాటిపై చేసిన ఆడిటు నివేదికతో కలిపి రాష్ట్ర ప్రభుత్వమునకు పంపించవలెను. ప్రభుత్వము దానిని రాష్ట్ర శాసనమండలి సమక్షములో ఉంచునట్లు చేయవలెను. మరియు ఆడిటు నివేదిక నుండి ఉత్పన్నమయ్యే విషయంపై తగు చర్యను తీసుకొనుట కొరకు ఆడిటు నివేదిక నకలును కమీషనుకు పంపించవలెను.

వార్షిక నివేదిక.

17. కమీషను ప్రతి ఒక ఆర్థిక సంవత్సరము ముగింపు తరువాత వీలైనంత త్వరగా గత సంవత్సరములో తన కార్యకలాపాల వివరాలను తెలియచేస్తూ ఒక నివేదికను తయారుచేసి విహితపరచబడునట్టి తేదీకి ముందుగా మరియు అట్టి ప్రరూపములో రాష్ట్ర ప్రభుత్వమునకు పంపించవలెను. మరియు రాష్ట్ర ప్రభుత్వము దానిని అందుకున్న తరువాత వీలైనంత త్వరగా ప్రతి ఒక నివేదికను శాసనసభ సమక్షంలో ఉంచేటట్లు చూడవలెను.

## అధ్యాయము – V

## వివిధ విషయములు

కమీషన్ యొక్క ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులు పబ్లికు సేవకులుగా పరిగణించబడుట.

18. ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన కమీషన్ యొక్క ఛైర్‌పర్సన్ మరియు అందరు సభ్యులు మరియు అధికారులందరు మరియు ఇతర ఉద్యోగులందరు, ఈ చట్టపు నిబంధనలను లేదా చేయబడిన వినియమములు లేదా అందు జారీ చేయబడిన ఉత్తరువులు లేదా అనుదేశములను అనుసరించి పనిచేయునపుడు లేదా అట్లు తాత్పర్యతమగునపుడు భారత శిక్షాస్మృతి, 1860 యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థము లోపల పబ్లికు సేవకులుగా పరిగణించబడవలెను.

1860లోని 45వ కేంద్ర చట్టము.

సద్భావముతో తీసుకొనిన చర్యలకు రక్షణ.

19. ఈ చట్టము, లేదా అందు చేయబడిన వినియమములు లేదా అందు జారీ చేయబడిన ఉత్తరువులు లేదా అనుదేశములను పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనను కమీషన్, ఛైర్‌పర్సన్ లేదా ఎవరేని సభ్యునిపై, అధికారి లేదా ఉద్యోగిపై ఎట్టి దావా అభియోగము లేదా ఇతర శాసనిక చర్య ఉండదు.

20. (1) కారణములను వ్రాతపూర్వకముగా రికార్డుచేయు హక్కుకులోబడి, కమీషన్ యొక్క ఏవేని నిర్ణయములను పునరీక్షించవలసినదని నిర్ధారించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు అధికారము ఉండవలెను. ఆదేశములు జారీచేయుటకు రాష్ట్ర ప్రభుత్వము యొక్క అధికారము.

(2) ప్రజాహితము దృష్ట్యా నోటమాట ఉత్తరువు ద్వారా కమీషన్ యొక్క ఉత్తరువులను రాష్ట్ర ప్రభుత్వము సవరించవచ్చును మరియు మార్పు చేయవచ్చును.

21. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరుచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండినట్టియు, ఆ చిక్కును తొలగించు నిమిత్తము అవసరమని తోచునట్టి నిబంధనలను ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా ప్రభుత్వము చేయవచ్చును: చిక్కులను తొలగించుటకు అధికారములు.

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి మూడు సంవత్సరములు గడిచినమీదట ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఏ ఉత్తర్వును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు, అది చేయబడిన వెంటనే రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచబడవలెను.

22. (1) ప్రభుత్వము పూర్వానుమతిలో ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటకు కమీషను వినియమములను చేయవచ్చును. వినియమములను చేయుటకు అధికారములు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి వినియమములు సాధ్యమైనంత వెంటనే రాష్ట్ర శాసనమండలి సమక్షమున ప్రవేశపెట్టబడవలెను.

23. (1) రాష్ట్ర ప్రభుత్వము ఈ చట్టపు నిబంధనలను అమలు చేయుట కొరకు కమీషనును సంప్రదించి అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) పైన పేర్కొనబడిన అధికారముల వ్యాపకతకు భంగం వాటిల్లకుండా ఈ క్రింది అన్ని లేదా ఏవేని విషయముల కొరకు అట్టి నియమములను చేయవచ్చును. అవి ఏవనగా:

(ఎ) తమ కృత్యములను నెరవేర్చుటలో సభ్యులు అనుసరించుటకు కార్యవిధానము;

(బి) ఉన్నత విద్యా సంస్థలను మానిటరు చేయుట;

(సి) ఈ చట్టపు 17వ పరిచ్ఛేదము క్రింద కమీషను నిర్వహించవలసిన అకౌంట్ల ప్రరూపము మరియు రీతి;

(డి) కమీషను తగిన విధముగా పనిచేయుటకు అవసరమైనట్టి ఇతర విషయములు.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు - కారణాలు

భారతదేశపు ఉన్నత విద్యా వ్యవస్థ విద్యార్థుల పరంగా ప్రపంచంలో చైనా మరియు సంయుక్త రాష్ట్రాల తరువాత మూడవ అతి పెద్ద వ్యవస్థగా ఉన్నది. ఇటీవల కాలంలో జరిగిన ప్రైవేటీకరణ మూలంగా ఉన్నత విద్యారంగం వివరణాత్మకంగా పెరిగి, విద్యా ప్రమాణంలో మొత్తంగా క్షీణత, పెరిగిన అవినీతి మరియు విద్యా ఖర్చులు పెరుగుదలతో సహా అనేక వివాదాంశములకు దారితీసింది.

ముసాయిదా జాతీయ విద్యావిధానం, 2019 ఈ సవాళ్ళను గుర్తించింది మరియు ప్రతి స్పందించే కనీస-తేలికైనది ఐతే గట్టిదైన - నిబంధనను అభివృద్ధి చేయాలని కోరుతున్నది. ఇది సుపరిపాలనతో పాటు ప్రజా ప్రవృత్తి, సమానత్వము, విశిష్టత, ఆర్థిక స్థిరత్వం మరియు సత్ప్రవర్తనలను చేకూర్చుటకు ఉద్దేశిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, ఉన్నత విద్యా రంగాన్ని అభివృద్ధిచేసి వర్ధనం చేయుటకు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నది. రాష్ట్రంలో ఉన్నత విద్య కొరకైన లక్ష్యాలను మరియు ఇంకా గొప్ప దార్శనికతను నెరవేర్చు వైపుగా సమానత్వము, నాణ్యత, ప్రవేశ సౌలభ్యం మరియు సమకూర్చగలుగుట అనేవి కీలకమైనవి.

ముసాయిదా జాతీయ విద్యావిధానం, 2019 ఉద్దేశాల ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రస్థాయిలో ఒక రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తుంది. ఇది కేంద్ర రెగ్యులేటర్లు మరియు ఉన్నత విద్యా సంస్థల మధ్య దూరాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రెగ్యులేటరు స్థానిక స్థాయిలోని సమస్యలపై మరింత అవగాహనను కలిగిఉండి అట్టి వివాదాంశములకు తగిన విచారణ చేస్తుంది. రెగ్యులేటరు ఉండుట వలన ప్రజలు ముఖ్యంగా విద్యార్థుల పట్ల క్రమబద్ధత పాటింపు మరియు విద్యాసంస్థల జవాబుదారీతనం పెరుగుతుంది. దాని ద్వారా పారదర్శకత పెరుగుతుంది.

ఆ ప్రకారంగా, విద్యాప్రమాణాల నిర్వహణ, ఫీజు క్రమబద్ధీకరణ మరియు ఉపాధ్యాయుల సేవా షరతుల నిర్వహణ జరిగేటట్లు చూచుటపై ప్రధానంగా దృష్టిపెట్టి ఉన్నత విద్యా సంస్థలలో విద్యా నాణ్యత ఏకరూప అభివృద్ధిని ప్రోత్సహించుటకు మరియు ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలను క్రమబద్ధం చేయుటకు ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య రెగ్యులేటరీ మరియు మానిటరింగు కమీషనును స్థాపించాలని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశిస్తుంది.

డా॥ ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ఈ ప్రతిపాదన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్నత విద్యా రెగ్యులేటరీ మరియు మానిటరింగు కమీషను స్థాపించుటకు సంబంధించినది. సదరు రెగ్యులేటరీ కమీషనులో ఉన్నత న్యాయస్థానంలో పదవీవిరమణ చేసిన న్యాయమూర్తి అయిన ఒక చైర్మన్ ఒక వైస్-చైర్మన్, ముగ్గురు విద్యావిషయక సభ్యులు, ఒక ఆర్థిక సభ్యుడు మరియు ఒక పరిపాలక సభ్యుడు ఉంటారు. వీరికి ఇతర ఇనాములతో పాటు పారితోషికాన్ని చెల్లించవలసి ఉంటుంది. కమీషనులోని సభ్యులందరూ సంవత్సరమంతా పూర్తికాలం పాటు పనిచేయవలసి ఉంటుంది. అందుచేత ప్రభుత్వం సొంతంగా గాని లేదా అద్దె వాహనాలను సమకూర్చవలసిన అవసరము కూడా ఉన్నది. కమీషను మద్దతు సిబ్బందితో సహా ఒక కార్యదర్శి హోదాలో కార్యాలయ సిబ్బంది అధిపతిగా ఒక ప్రధాన కార్యనిర్వాహణాధికారి (సి.ఇ.ఓ)ని కూడా కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ప్రతిపాదిత రెగ్యులేటరీ కమీషనులో విలీనం చేయబడుటకు ఉద్దేశించిన "ఏఎఫ్ఆర్‌సి' అనే సంస్థ ఉన్నది. సదరు ఏఎఫ్ఆర్‌సి పైన చేయు వ్యయాన్ని తీసివేయడం జరుగుతుంది. ప్రతిపాదిత కమీషను కారణంగా అయ్యే వ్యయం సంవత్సరానికి దాదాపుగా రూ.5.00 (ఐదు కోట్ల రూపాయలు) కోట్లుగా ఉంటుంది.

డా॥ ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 3,4,5,8,9,10,11,16,17,22 మరియు 23 అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయడానికి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ప్రాధికారమిచ్చుచున్నది. ఆ విధముగా చేయబడిన అన్ని అధిసూచనలు, నియమములు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షములో ఉంచవలెను. మరియు అవి శాసనమండలిచేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినవి.

డా॥ ఆదిమూలపు సురేష్

విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యను క్రమబద్ధము చేయు మరియు పర్యవేక్షించు కమీషను బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా॥ ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.